క్లుప్తంగా

వంశీకృష్ణకు ఉత్తమ వైద్యాధికారి అవార్డు


అవార్డు అందజేస్తున్న కలెక్టర్

యాదగిరిగుట్ట: యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న వంశీకృష్ణ ఉత్తమ వైద్యాధికారి అవార్డు అందుకున్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ పమేలా సత్పతి ఈ అవార్డు అందజేశారు. అదే పీహెచ్‌సీలో మేల్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న ఈశ్వర్‌చందర్ ఉత్తమఆరోగ్యకార్యకర్త అవార్డు అందుకున్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

ఆలేరురూరల్ : మండలంలోని గొలనుకొండ గ్రామ ప్రజలకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య, నీలం పద్మ, ఎజాజ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కమిటీని మంగళవారం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేసారం నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా పగడాల శివ, కార్యవర్గ సభ్యులుగా నాగ సూరిబాబు, పగడాల సతీష్, తాళ్ల సాయి, దేవతల మహేశ్, శివ ఎన్నికయ్యారు.

సీసీరోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని వినతి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 13వ వార్డు పరిధిలోని వినాయకనగర్ కాలనీవాసులు మంగళవారం కౌన్సిలర్ సుల్తాన్ రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీల నిర్మాణం, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకటనర్సింహారావు, కానుగు నర్సింహ, కోడి కృష్ణ, మిర్యాల శ్రీహరి, బాలగోని శ్రీనివాస్, కొత్త నర్సింహ్మ, వనం మధు, శంకర్ పాల్గొన్నారు.

గిరిజనులకు పట్టాలు ఇవ్వాలి

సంస్థాన్ నారాయణపురం: రాచకొండలో సర్వే నెంబర్ 192, 106, 273లో సాగు చేసుకుంటున్న గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలని సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, కె.శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, పల్లె మల్లారెడ్డి, భీమనపల్లి గాలయ్య ఉన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు : ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దగాపడ్డ తెలంగాణలో మార్పు కోసం మహా ఉద్యమం కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్లకొండ వేణు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఖేష్, దుర్గాప్రసాద్, మధన్, పవన్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధిహామీ పనులపై సమీక్ష సమావేశం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో ఉపాధిహామీ పనుల సమీక్షా సమావేశాన్ని మంగళవారం ఉపాధిహామీ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఈజీఎస్ పనులపై చర్చించారు. గ్రామంలో గత రెండు సంవత్సరాల్లో రూ.51 లక్షల విలువ గల పనులను చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బీమగాని రాములు, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : 18ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వీరాభాయి అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో గుర్తించిన వికలాంగుల ఓటర్ల వివరాలను ఎప్పటికపుడు యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డి, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీత్లా పండుగ


పూజలు చేస్తున్న గిరిజనులు

తుర్కపల్లి: మండలంలోని మోతీరాంతండాలో గిరిజనులు సీత్లా పండుగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ బిచ్చునాయక్, వార్డు మెంబర్లు వెంకటేశ్, గమ్లీ, శ్రీనివాస్ నాయక్, నాయకులు హరికుమార్, మంగిత్య వినోద్‌నాయక్, నాగేశ్, జయేందర్, నరేందర్, సాల్య, వాలియా తదితరులు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణ అందరి బాధ్యత

రామన్నపేట : జనాభా నియంత్రణ మనందరి బాధ్యత అని మండల వైద్యాధికారి అశ్వినికుమార్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల మునిపంపుల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యులు మహేందర్, నరేందర్, చందన్నీ, వెంకట్, ఎంఎల్‌హెచ్‌పీలు బేబీ శాలిని, చంద్రకళ, గోపాల్, విజయ్‌కుమార్, వాణిశ్రీ, మల్లేశ, ఏఎన్‌ఎం మంజుల, సాదియా, గౌసియా, గీత, కేతమ్మ, పద్మ,ఆదిలక్ష్మి, విజయ, శ్యామల, ప్రశాంతి, సంధ్య, రజిత, అరుందతి, కవిత పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుప్రియ, సీహెచ్‌ఓ జయలక్ష్మి, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, మాధవి, అనిత, శ్రీకాంత్, జానకీరాములు, దయామని, కవిత పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి విలియం కేరి, సిబ్బంది కరుణాకర్, సైదులు, అలివేలు పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రామన్నపేట : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలి

భూదాన్‌పోచంపల్లి : జనాభా నియంత్రణకు ప్రతిఒక్కరూ కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని మండల వైద్యాధికారి యాదగిరి అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి శ్రీవాణి, డీపీఎంఓ బస్వరాజ్, సూపర్‌వైజర్ రాజేశ్వరీ, శ్వేత, కృష్ణవేణి, విలియమ్స్, వసంత, లక్ష్మణ్‌బాబు, పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి , డాక్టర్


మోత్కూరులో..

హేమంత్‌కుమార్, అమరావతి, సీహెచ్‌వో దేవకి, పబ్లిక్ హెల్త్ నర్స్ టీకేఆర్ లక్ష్మి, ఏఎన్‌ఎంలు రాములమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ క్రాంతి కుమార్, తేజ, సీహెచ్‌వో మురళీధర్, సిబ్బంది ప్రవీణ్, జనార్దన్ శంకర్, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.


రాజాపేట : ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది


ఆత్మకూరు(ఎం)లో..


భూదాన్‌పోచంపల్లి : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట: ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, మాజీ సర్పంచ్ కసావు శ్రీనివాస్‌గౌడ్, విజ్ఞాన పాఠశాల కరస్పాండెంట్ రాంరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రశాంత్‌నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ సీహెచ్ ఉపేందర్, డాక్టర్ సీహెచ్ ప్రశాంత్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మలక్‌పేటలోని యశోద ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ ఉపేందర్, డాక్టర్ షోయబ్, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ రత్నమాల, ఉమాదేవి, మార్కెటింగ్ మేనేజర్ శివకుమార్ పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న నాయకులు

ముదిరాజ్‌లు ఐక్యతతో ముందుకు సాగాలి

రామన్నపేట : ముదిరాజ్‌లు ఐక్యతతో ముందుకు సాగాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కోల్పుల హరినాథ్, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్‌బాబు అన్నారు. మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పాశం సంజయ్‌బాబు, జిల్లా డైరెక్టర్ కర్రె రమేష్‌లను మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు జినుకల ప్రభాకర్, కందుల హన్మంత్, మాదాసు రమేష్, గణేష్, రాములు, మల్లయ్య, వెంకటేష్, అంజయ్య, చంద్రయ్య, శ్రీను, రమేష్, అరుణ, మణెమ్మ, రాములు పాల్గొన్నారు.


సంజయ్‌బాబును సన్మానిస్తున్న మత్స్యకారులు

ఎంపీ బండి సంజయ్ జన్మదిన వేడుకలు

భువనగిరి : బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ జన్మదినోత్సవాన్ని మంగళవారం బండి సంజయ్ అన్న యువసేనా నాయకులు ఆకుల చంద్రమౌళి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలోగల సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి సత్యం, కాదూరి అచ్చయ్య, పన్నీర్ రాజు, భువనగిరి శ్యాంసుందర్, శ్రీకర్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో ఎంపీ బండి సంజయ్ జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, రమేశ్, శ్రీనివాస్, రాజుకుమార్, శ్రీహరి, చంద్‌పాష, రామచంద్రం, బాబు, వేణు, మేకల పాండు, అనిల్, శ్రీకాంత్, భాను, సాయి, గణేశ్ పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించే వరకు పోరాటం ఆగదు


యాదగిరిగుట్ట: ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు, మధ్యాహ్న భోజన కార్మికులు


భువనగిరి : డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

యాదగిరిగుట్ట: మధ్యాహ్న భోజన కార్మికుల సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు పోరాటం ఆగదని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు అన్నారు. పెండింగ్ బిల్లులను డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజ పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది నెలల నుంచి కోడిగుడ్లు, వంట బిల్లులు, గౌరవ వేతనాలను చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ముంతాజ్‌బేగం, వసంత, మణేమ్మ, యాదమ్మ, లక్ష్మి, అండాలు, రాజమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

భువనగిరి: మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని ఏఐయూటీసీ రాష్ట్ర కార్యదర్శి, ఎండీ ఇమ్రాన్ అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మంగళవారం డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 ఫిబ్రవరిలో అసెంబ్లీలో వంట కార్మికుల వేతనం పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారని, కానీ ఇప్పటి వరకు పెంచిన వేతనాలు ఇవ్వలేదన్నారు. పెంచిన వేతనాలను చెల్లించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వంట కార్మికుల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఈఓ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్‌బాబు, వంట కార్మికులు జిన్న కృష్ణ, సంధ్య, లక్ష్మీ, అనసూర్య, రాజమణి, పుష్ప, కాజల్, రాములమ్మ, వాణి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మధ్యాహ్న భోజన కార్మికుల గౌవర వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. ఇమ్రాన్ అన్నారు. వంట కార్మికులకు గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎంఈఓ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, భారతమ్మ, కైరంకొండ ఆనంద్, బుచ్చమ్మ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లులు రాని కారణంగా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అంజమ్మ, వెంకటమ్మ, లక్ష్మిభాయి, భూలక్ష్మి, సాలమ్మ, సరోజన, జయమ్మ తదితరులు పాల్గొన్నారు

మాపై ఆరోపణలు చేయడం సరికాదు

గుండాల: భూ కబ్జాదారులు, ఇసుక మాఫియా, పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా అమ్ముకునే వ్యక్తులు తమపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని గుండాల సర్పంచ్ చిందం వరలక్ష్మిప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలు ఆదరించి తనను సర్పంచ్‌గా గెలిపించారని, ఎమ్మెల్యే గొంగిడి సునీత, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కాదని అన్నారు. తమ కుమార్తె వివాహానికి రూ.70 వేలు ఇచ్చి, రూ.లక్ష ఇచ్చామని బీఆర్‌ఎస్ కార్యకర్తలతో బదనాం చేయించడం సరికాదన్నారు. డబ్బులను వాపస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సర్పంచ్‌గా అవినీతి చేసినట్లు నిరూపిస్తే మోకాళ్లపై యాదగుట్ట మెట్లు ఎక్కుతానని సవాల్ విసిరారు. గొంగిడి మహేందర్ రెడ్డి తన స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరలేదాని ప్రశ్నించారు. తమ కుటుంబంపై ఆరోపణలు చేయడం మానుకోవాలని సర్పంచ్ పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

సంస్థాన్ నారాయణపురం: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, యాదయ్య, ఎండీ అక్బర్ అలీ, మారయ్య, బిట్టు సత్యనారాయణ, చాపల నర్సింహ, గూడూరు వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌యాదవ్, పాందునాయక్, కాట్రోత్ సేవపాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు : మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు తుక్కాని మధురెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ సమకూర్చినరూ.25వేలఆర్థికసాయాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లు పట్టివేత

రాజాపేట : ఎలాంటి అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకున్నట్లు తహసీల్దార్ రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కో టిప్పర్‌కు రూ. 5వేల చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు.

రవీందర్‌రెడ్డిపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు

భువనగిరిటౌన్: కలెక్టరేట్‌లో ధరణి కో ఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న రవీందర్‌రెడ్డిపై చర్య తీసుకోవాలని కోరుతూ యువజన కాంగ్రెస్ నాయకుడు ఎడమ ప్రవీణ్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో దేవకొండ మహేష్, నోముల తరుణ్ పాల్గొన్నారు.

పుస్తక పఠనం ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ

మోత్కూరు : విద్యార్థులకు పుస్తక పఠనం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నామని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ అన్నారు. మంగళవారం పుస్తక పఠనోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన

వలిగొండ : ప్రకృతి వైపరీత్యాలు సంబవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండలంలోని లింగరాజుపెల్లి గ్రామంలో జాతీయ విపత్తుల ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దళ కమాండర్ ముఖేష్ కుమార్, ఎంపీడీ ఓ గీతారెడ్డి, తహసీల్దార్ గణేష్‌నాయక్, సర్పంచ్ ఉమా, ఎంపీఓ అంజిరెడ్డి,ఆర్‌ఐ రాజేశ్ పాల్గొన్నారు.

బస్సు సర్వీస్ పునరుద్ధరించాలని వినతి

వలిగొండ : మండలంలోని పొద్దటూరు గ్రామానికి బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : లేబర్‌కార్డులను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్‌ఎస్‌కేవీ మోత్కూరు పట్టణ అధ్యక్షులు బందెల శ్రీను అన్నారు. మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో పలు కార్మిక సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో చెడిపల్లి ఆనంద్, కూరెళ్ల ప్రభాకర్, సోమ నరేందర్, మున్నీరోద్దిన్, శ్రీశైలం, సుబ్బు, సూరిబాబుశర్మ, కూరెళ్ల భిక్షం, యాదగిరి, రాములు, కూరెళ్ల రోశయ్య, నరేందర్‌రెడ్డి, సోమనర్సు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఆలేరురూరల్ : రైతులకు మూడు గంటల విద్యుత్ సరిపోతుందని వ్యాఖ్యానించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, మార్కెట్ డైరక్టర్ పత్తి వెంకటేష్, కుండె సంపత్, బేతిరాములు, దయ్యాల సంపత్, రమణారెడ్డి, పూల శ్రవణ్, సీస సత్తయ్య, చింతకింది మురళి, సంతోష్, శివ, గణేష్, మహేష్, నీలం సత్తయ్య, భరత్, బాలరాజు, ఆలేటి అరుణ, టింకు, రాజు వినయ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రైతులకు మూడు గంటల విద్యుత్ ఇస్తే చాలంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గద్దం దశరథ గౌడ్, పల్లెర్ల సర్పంచ్ నాయిని నర్సింహరెడ్డి, ఇంద్రారెడ్డి, ఉప్పలయ్య యాదవ్, భిక్షపతి, కాంబోజు భాను, శ్రీనువాసరెడ్డి, శ్యంతన్ రాజు, కోరె వెంకన్న, ఎలగందుల విజయ్, బూడిద చంద్రశేఖర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

రామన్నపేట : రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదని వ్యాఖ్యానించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, గొరిగె నర్సింహ, ఎండీ ఆమేర్, పోతరాజు సాయి, జాడ సంతోష్, రామిని రమేష్, మీర్జా ఇనాయతుల్లాబేగ్, ఎండీ నాజర్, అల్లయ్య, బడుగు రఘు, అస్లాంబేగ్, రాం శివకుమార్, సత్యప్రకాష్, ఆముద లక్ష్మన్, ఎండీ అన్వర్, జాడ అమరేందర్‌రెడ్డి, నోముల శంకర్, చెరుకు ఉపేందర్, గాదె శ్రీకాంత్, తీర్పారి ఐలయ్య, దశరథ, రాము, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : విద్యుత్ సరఫరాపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు బి.కళ్యాణ్‌చక్రవర్తి, పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, వెంకన్న, కుమారస్వామి, తిరుమలేష్, మధు, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.


ఆలేరురూరల్ : రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రాజాపేట : రైతులకు మూడుగంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, బాలలక్ష్మి, భాస్కర్‌గౌడ్, సంతోష్ గౌడ్, మధుసూదన్‌రెడ్డి, జశ్వంత్, నర్సింహులు, వీరేషం, రాజు, సిద్దులు, రవి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : తెలంగాణలో రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని అనుచిత వాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, గౌడుగు చంద్రమౌళి, పూడూరి నవీన్ గౌడ్, బోనంకూర మల్లేష్, జూపల్లి భరత్ కుమార్, కుక్కదువు ఉపేందర్, కూర వెంకటేష్, పాపిరెడ్డి, బొర్ర నర్సింహ పాల్గొన్నారు.

తుర్కపల్లి: రైతులను కించపరిచే విధంగా మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై చర్య తీసుకోవాలని జెడ్పీ వైస్ చైర్మన్ బీకునాయక్, బీఆర్‌ఎస్ సెక్రెటరీ జనరల్ శాగర్ల పరమేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఇమ్మడి మల్లప్ప, రాంమోహన్‌శర్మ, సత్యనారాయణ, మహేందర్, నల్లశ్రీకాంత్, విష్ణు, ప్రభాకర్, మోతీరాంనాయక్, కనకరాజు, లింగం, బాల్‌రాజు పాల్గొన్నారు.


మోత్కూరులో..

అడ్డగూడూరు : మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్ట బొమ్మను మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య , జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, సత్యంగౌడ్ , మహేంద్రానాథ్, సర్పంచ్ త్రివేణి, పరమేష్, దేవగిరి, పరమేష్, అరవింద్, రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రైతులే గుణపాఠం చెప్పాలి

చౌటుప్పల్ : కాంగ్రెస్‌కు రైతులే తగిన గుణపాఠం చెబుతారని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులను కించపరిచే విధంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై మాట్లాడడాన్ని ఆయన ఖండించారు. ఆయన వెంట సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్ ఉన్నారు.


తుర్కపల్లి : రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


రాజాపేటలో..


ఆత్మకూరు(ఎం)లో..

రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడం సిగ్గుచేటు

భువనగిరిటౌన్ : ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసి వ్యాఖ్యలను వక్రీకరించడం సిగ్గుచేటని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని రైతు బజార్‌వద్ద రేవంత్‌రెడ్డి వ్యాఖ్యాలను వక్రీకరించిన మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు ఈరపాక నరసింహ పడిగెల రేణుక ప్రదీప్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ మజార్ పాష, నరసింహ గౌడ్, గిరీష్ కుమార్, దేవేందర్, ఉపేందర్, నాకోటి రాము,మల్లారెడ్డి, దాసరి మధు, శేఖర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.


మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

సాక్షి నెట్‌వర్క్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రాల్లో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు ర్యాలీలు నిర్వరహించి నిరసన తెలిపారు. సమ్మెకు పలువురు నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలన్నారు.


భూదాన్‌పోచంపల్లి : మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు


భువనగిరి : పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న గూడూరు నారాయణరెడ్డి


యాదగిరిగుట్టరూరల్ : ర్యాలీ నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులు

నార్నే రియల్ ఎస్టేట్ సంస్థపై చర్య తీసుకోవాలి

బీబీనగర్: బీబీనగర్ మండల కేంద్ర పరిధిలో గల నార్నే రియల్ ఎస్టేట్ సంస్థపై చర్య తీసుకోవాలని కోరుతూ మంగళవారం నార్నే ఎస్టేట్ భూ బాధితుల సంఘం అధ్యక్షుడు పంజాల సురేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు శ్రీనివాస్, జంగారెడ్డి, లక్ష్మీనారాయణ, బస్వయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

ఆలేరురూరల్ : వచ్చే ఎన్నికల్లో ఆలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన పలువురు నాయకులు నుంచి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, ఎం.ఎ.ఎజాజ్, వెంకటేశ్వర్లు, కట్టిగొమ్ముల సాగర్‌రెడ్డి, వెంకటస్వామి, కలకుంట్ల లోకేష్, ఉప్పలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్‌పాస్ పనుల పరిశీలన

భువనగిరిటౌన్ : పట్టణంలోని అర్బన్‌కాలనీలో గల రైల్వే అండర్‌పాస్ వద్ద జరుగుతున్న మరమ్మతు పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు పరిశీలించారు. వెంటనే పనులు పూర్తయ్యేలా చర్య తీసుకోవాలన్నారు.